

మంథని రూరల్: పుట్టపాకలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

మంథని, నవంబర్ 4: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ కళాకారుల బృందం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో పుట్ట మధూకర్ చేసిన అభివృద్ధి పనులను కళాకారులు పాటల రూపంలో వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కళాకారుల బృందం డివిజన్ అధ్యక్షుడు ఏట రవి మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ గెలుపే లక్ష్యంగా కళాకారులమంతా 20 రోజుల పాటు ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్, పుట్ట మధూకర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తూ బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేస్తామన్నారు. మంథని నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలన్నా.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరాలన్నా.. ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బాసి శ్రీను, కళాకారులు పాల్గొన్నారు.

మంథని రూరల్, అక్టోబర్ 4: గ్రామాల అభివృద్ధి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కారుతోనే సాధ్యమవుతుందని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, జడ్పీటీసీ తగరం సుమలతశంకర్‌లాల్, ఆకుల కిరణ్, ఏఎంసీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస యాదవ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పెగడ శ్రీనివాస్ చిల్లపల్లి, సిరిపురం,ఆరెంద, గోపాల్‌పూర్, చిన్న ఓదాల, కాకర్లపల్లి, పుట్టపాకతో పాటు తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. మంథని అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. స్థానికంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే గొప్ప నాయకుడు పుట్ట మధూకర్ అని వివరించారు. అందుబాటులో ఉండే నాయకుడికి ఓటు వేసి మంథనిని అభివృద్ధి చేసుకుందామన్ని విన్నవించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు దండె ప్రసాద్, మాసిరెడ్డి శ్రీకళ, కెక్కర్ల సునీత, ఎడ్ల పద్మ బాపు, పద్మ, నాయకులు బాపు, సుధాకర్, అయిలి సత్యనారాయణ, రవి, మహేందర్, ఉపేందర్, పంచిక రమేష్‌లతో పాటు పలువురు ఉన్నారు.

**పుట్ట మధు గెలుపు ఖాయం..!**

కమాన్‌పూర్, నవంబర్ 4: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు గెలుపు ఖాయమని బీఆర్ ఎస్ జిల్లా నాయకుడు ఇనంగంటి రామారావు అన్నారు. కమాన్‌పూర్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. జూలపల్లి, పేరపల్లి, పెంచికల్ పేట్ గ్రామాల్లో ఆయా గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, సర్పంచ్‌లు బొల్లపెల్లి శంకర్ గౌడ్, కొండ వెంకటేశ్, ఉప సర్పంచ్‌లు పోలుదాసరి సాయి కుమార్, బొజ్జ రాజసాగర్, గ్రామ శాఖ అధ్యక్షులు పోలుదాసరి వినోద్, నీల రాజయ్య, నాయకులు ఆకుల బాపు, వెంగళి రాజయ్య పాల్గొన్నారు

**జోరుగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం**

ముత్తారం, నవంబర్ 4: మండలంలోని సీతంపల్లి, ఇప్పలపల్లిలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య, ఓడేడ్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, ముత్తారంలో వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు, కేశన్‌పల్లిలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, ఖమ్మంపల్లిలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు అల్లం తిరుపతి, మచ్చుపేటలో ఆర్‌బీఎస్ మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పులిపాక నగేష్, ఉప్పు సుగుణ శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు తాటి నగేశ్, నరెడ్ల రమేశ్, దినేశ్, అలువోజు రవీందర్, గాజుల శ్రీనివాస్, ఖమ్మంపల్లి మాజీ సర్పంచ్ సదానందం, మాజీ ఎంపీటీసీ బండారు సుధాకర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చల్ల సమ్మయ్య, ఉప సర్పంచ్‌లు దేవునూరి భాను కుమార్, సతీష్, తాత బాలు, యూత్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**రామయ్యపల్లె, సెంటనరీకాలనీలో**

రామగిరి, నవంబర్ 4 : మండలంలోని రామయ్యపల్లె, సెంటనరీకాలనీలో జడ్పీటీసీ మ్యాదరవేన శారద, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శెంకేసి రవీందర్, పన్నూర్ సర్పంచ్ అల్లం పద్మ, టీబీజీకేఎస్ ఆర్జీ – 3 ఉపాధ్యక్షుడు శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన భాస్కర్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేశారు. బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



మంథని : అంబేద్కర్‌చౌరస్తాలో పాటలు పాడుతున్న కళాకారులు

# బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం

- గులాబీ పార్టీలోకి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు
- ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

మహదేవపూర్,నవంబర్ 4 : బీఆర్ఎస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతున్నది. మంథనిలోని రాజగృహాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ సమక్షంలో ఎన్కపల్లి,కిష్టరావుపేట గ్రామాలకు చెందిన 100 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గులాబీ పార్టీలో చేరారు. పుట్ట మధూకర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో సయ్యద్ షాకీర్ అలీ, సోల సతీశ్, సయ్యద్ వాలీద్, జాగరీ బాపు, సోలా వీరేశ్, ముక్కెర శ్యాంసుందర్, ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్ రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అన్కారి ప్రకాశ్, నాయకులు మురుకుట్ల రాజు, జాగరి నగేశ్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.



మహదేవపూర్ : కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

**దేవరాంపల్లి కాంగ్రెస్ నాయకుల చేరిక**

కాటారం, నవంబర్ 4: మండలంలోని దేవరాంపల్లి గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలు మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

**యామన్‌పల్లి నుంచి**

మహాముత్తారం, నవంబర్ 4: మండలంలోని యామన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు కొయ్యల సంతోష్, అట్టెం పోచయ్య, చింతల గణేష్, జోడు సృజన్, చెవ్వ విక్రమ్, జాడి రాజబాపు, అట్టెం సంతోష్, దయ్యపు దేవేందర్, జాడి సురేష్, సుంకరి మహేశ్, జాడి సాయివర్ధన్ ఉన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చింతల వెంకటస్వామి, అట్టెం రజాకర్, చింతల సమ్మయ్య, జోడు సంపత్ పాల్గొన్నారు.



కాటారం : బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పుతునన జడ్పీ చైర్మన్ పుట్ట మధు.

## కంప్యూటర్ అందజేత

రామగిరి నవంబర్ 04 : రత్నాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలోని 180 మంది విద్యార్థులకు బ్యాగులు, పబ్లిక్ అడ్రసింగ్(సౌండ్) సిస్టం, కంప్యూటర్‌ను బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ శనివారం అందజేసింది. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ ప్రతినిధి కొలేటి సతీశ్ మాట్లాడారు. సుమారు 600 మందికి పైగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు సంఘంగా ఏర్పడి తమ ఆదాయంలో కొంత భాగాన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు వెచ్చిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేగోలపు సదానందం,సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు తూము శోభన్ రావు, ఎస్ఎంసీ చైర్మన్ నగునూరి శ్రీనివాస్, కర్రు సురేశ్, తదితరులు పాల్గొన్నారు.



కమాన్‌పూర్ : నియామక పత్రం అందజేస్తున్న పుట్ట మధూకర్

## నియామకం

కమాన్ పూర్, నవంబర్ 4: బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధిగా పెంచికల్‌పేట్‌కు చెందిన ఆకనపల్లి సుధాకర్ గౌడ్‌ను నియమితులయ్యారు. నియామక ఉత్తర్వులను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ శనివారం అందజేశారు. తన నియామకానికి సహకరించిన జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, మండల ప్రజాప్రతినిధులు, నాయకులకు సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, పలువురు పాల్గొన్నారు.



రామగిరి : బేగంపేటలో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఏపీఎం స్వరూప



కమాన్‌పూర్ : కొనుగోలు కేంద్రాం ప్రారంభిస్తున్న ఏపీఎం శైలజ

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కమాన్‌పూర్, నవంబర్ 4: సెర్ప్ ఆధ్వర్యంలో కమాన్‌పూర్, ముల్కలపల్లి, పేరపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం శైలజాశాంతి, గ్రామైక్య సంఘాల బాధ్యులు శనివారం ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని తక్కువ ధరకు దళారులకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని కోరారు. కార్యక్రమాల్లో సీ. సీ లు శ్రీనివాస్, ఎల్లమ్మ, పుల్ల మహేశ్వరి, సత్య, సుమలత పాల్గొన్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి**

రామగిరి, నవంబర్4 : రైతులు తాము పండించిన ధాన్యాన్న కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని డీపీఎం రవి, ఐకేపీ ఏపీఎం స్వరూప కోరారు. శనివారం మండలంలోని బేగంపేట, నాగేపల్లి, రత్నాపూర్, కల్వచర్ల, రాజాపూర్, ముస్త్యాల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఐకేపీ సీసీలు శంకర్, బాపు, అనిత తదితరులు పాల్గొన్నారు.